కథ

# మల్లె పందిరి

**"ఏమయిందిరా బంటీ? ఎందుకేడుస్తున్నావు?" గాభరాగా అడుగుతూ లుంగీ పైకి మడిచి కట్టుకుంటూ హడావిడిగా హాలు లోకొచ్చేడు వరదరాజులు.**

**"చూడు తాతయ్యా! నాకు పది తొక్కుడు లడ్డిమ్మంటే అమ్మ రెండే ఇచ్చింది" ఏడుస్తూ చెప్పేడు ఏడేళ్ళ మనవడు బంటి.**

''అమ్మాయ్ విజయా!'' అంటూ కేకేసాడు వరదరాజులు. వంటింట్లో గారెల పప్పు గ్రైండ్ చేస్తున్న వరదరాజులు మూడో కూతురు విజయ పిండి చేత్తోనే హడావిడిగా వచ్చింది- ''ఏమిటి నాన్నా?'' అంటూ.

''ఏమ్మా! వాడు పది లడ్డిమ్మంటే రెండే ఇచ్చేవుట? వాడడిగినన్ని ఇస్తే నీ సొమ్మేం పోయిందే? పసివాణ్ని అలా ఏడిపిస్తున్నావు-లడ్డూలు అయిపోయేయా ఏమిటి?'' అభిమానమూ, కోపమూ కలగలిపి అన్నాడు వరదరాజులు.

''అన్ని లడ్డూలు ఒక్కసారిగా తింటే వాడి ఆరోగ్యం పాడైపోదా నాన్నగారూ?'' తండ్రి అభిమానానికి మురిసిపోతూనే అంది విజయ.

''ఇంతలోకే ఏమీ పాడైపోదు గానీ-ఇవ్వవే! అందరూ తినడానికే కదా చేయించింది'' అన్నాడు వరదరాజులు.

''వాడొక్కడికీ ఇస్తే మిగతా వాళ్ళు ఊరుకోరు మామగారూ! వాళ్ళకీ ఇమ్మంటారు. అప్పుడు అందరి ఆరోగ్యాలూ చెడిపోతాయి. పండుగ పూట సరదాగా ఉండక..ఎందుకు చెప్పండి?'' వంటింట్లోంచి వస్తూ అంది వరదరాజులు రెండో కోడలు భవాని.

''ఆరోగ్యాలు పాడైపోతే బాగుచెయ్యడానికి డాక్టర్లున్నారు లేమ్మా! ముందా లడ్డూల డబ్బా పట్రా!'' నవ్వుతూ అన్నాడు వరదరాజులు.

లోపలిగదిలో పేకాట ఆడుతూ డ్రాప్ చేసిన పెద్ద కొడుకు నాగేశ్వరరావూ, పెద్దల్లుడు రమణమూర్తీ నవ్వుతూ హాల్లోకి వచ్చేరు.

''మామగారు తొందరపడి 'డాక్టర్లున్నారు' అంటున్నారుగానీ, మీ అబ్బాయి పశువుల డాక్టరు -వెటరినరీ డోసు కనుక ఇచ్చేడంటే 'హరీ'మని పోగలం'' నవ్వుతూ అన్నాడు రమణమూర్తి.

''మా నాన్నగారు 'డాక్టర్లు' అన్నది నన్నూ, మిమ్మల్ని ఉద్దేశించి కాదు బావగారూ! మీరు డాక్టరే అయినా 'మీ చేతి మాత్ర-వైకుంఠ యాత్ర' అని తెలుసును. ఊళ్ళో చాలామంది మంచి డాక్టర్లున్నారు అన్న ఉద్దేశంతో అలా అన్నారు'' నవ్వుతూనే బావగారితో హాస్యమాడేడు నాగేశ్వరరావు.

''అవును. కానీ నాకో మంచి ఆలోచన వచ్చింది. ఒరేయ్! అందరూ ఇలా రండర్రా!'' అంటూ గది వైపూ, వంటింటి వైపూ చూస్తూ కేకేసాడు వరదరాజులు.

గదిలో పేకాట ఆడుకుంటున్న కొడుకులూ, అల్లుళ్ళూ, వంటింట్లో వంట పని చేసుకుంటున్న భార్యా, కోడళ్ళూ, కూతుళ్ళూ-అందరూ జరుగుతున్న సంభాషణ వింటూనే ఉన్నారు. అప్పుడే ఆట పూర్తయినందువల్ల కొడుకులూ, అల్లుళ్ళూ, వరదరాజులుకొచ్చిన ఆలోచన ఏమిటో తెలుసుకోవాలన్న కుతూహలంతో హాల్లోకి వచ్చేరు. వంట పని పూర్తికాకపోయినా-అదే కోరికతో ఆడవాళ్ళు కూడా వచ్చేరు.

''యశోదా! ఆ లడ్డూల డబ్బా ఇలా తీసుకు రావే!'' అంటూ భార్యకి ఆర్డరు జారీ చేసేడు వరదరాజులు.

''ఎందుకండీ? మీకేదో వెర్రి పట్టినట్టుంది!'' నవ్వుతూ అంది యశోద.

''తీసుకు రావే చెప్తానూ!'' దీర్ఘాలు తీస్తూ అన్నాడు వరదరాజులు.

సైజులో బ్రిటానియా బిస్కట్ల డబ్బాలాగున్న స్టీలు డబ్బాని మోసుకొచ్చేరు పెద్దకోడలు మహలక్ష్మి, పెద్దకూతురు అనూరాధ కలిసి.

ఆ డబ్బాని మధ్యలోపెట్టి, వరదరాజులేం చెప్తాడోనని ఆత్రంగా చూస్తున్నారు అందరూ. మూత తీసి, దాన్నిండా ఉన్న తొక్కుడు లడ్డూలని చూసి తృప్తిగా కళ్ళెగరేశాడు వరదరాజులు.

''అందరూ కలిసి ఇందులోని లడ్డూలన్నీ తినెయ్యాలి. ఎవరు ఎన్ని లడ్డూలు తినగలరో చూద్దాం'' అన్నాడు. ఆ మాట వింటూనే 'హేయ్' అని అరుస్తూ పిల్లలందరూ డబ్బా మీద పడ్డారు.

''మీరుండండిరా!'' అంటూ వాళ్ళని అదిలించి ''మీకేమైనా మతిపోయిందా? పండుగ కదా-పిల్లలందరూ వస్తారు-నాలుగు రోజుల పాటు తింటారని చేయిస్తే- ఒక్కసారే తినేయమంటారేంటి?'' చిరుకోపంతో అడిగింది యశోద.

''నేనేమీ ఊరికే తినమనడం లేదు లేవే! తిన్న ప్రతి లడ్డూకి అయిదు రూపాయల చొప్పున ఇస్తాను. ఈ పోటీలో అందరూ పాల్గొండి. కడుపు పట్టినంత డబ్బు సంపాదించుకోండి'' నవ్వుతూ ప్రకటనలాగా చెప్పేడు వరదరాజులు.

''ఇదన్యాయం నాన్నగారూ! కడుపునిండా టిఫిను తిన్నాక ఇలాంటి పోటీ పెట్టడం ఏం బాగా లేదు'' లేకపోతే నాదే ఫస్టు అన్నట్టుగా అన్నాడు వరదరాజులు మరో కొడుకు భగవాన్లు.

''కర్రెక్ట్! కావాలంటే ఈ పోటీ ఏదో సాయంత్రం పెట్టండి. అప్పుడైనా ఒక కండిషను. మీకసలే షుగరు. అంచేత మీరు మాత్రం పోటీలో ఉండకూడదు'' అన్నాడు రమణమూర్తి.

''ఈ పోటీ పేరుతో నేను కూడా నాలుగు లడ్డూలు ఎక్కువ తినవచ్చునుకుంటే నన్నొద్దంటావేమిటయ్యా!'' నవ్వుతూ అన్నాడు వరదరాజులు.


''ఈ పోటీ సంగతి సాయంత్రం చూసుకోవచ్చు. గారెలు వేయించడం అయిపోతే భోజనాలు పెట్టేస్తాం. ఒక్క అరగంట ఆగండి'' అంటూ లడ్డూల డబ్బా అందుకుంది విజయ.

''అమ్మా! నాకు లడ్డూలియ్యవే'' అంటూ వెంటబడ్డాడు బంటీ.

''నోర్మూయ్యరా! ఇప్పటికే నాలుగు తిన్నావు. ఇంక చాలునవమ్మా! సాయంత్రం ఇస్తానులే'' అంటూ వంటింట్లోకి వెళ్ళిపోయింది విజయ.

వరదరాజులు రైల్వేలో స్టేషన్ సూపరింటెండెంట్‌గా పని చేసి రిటైరయ్యేడు. అయిదుగురు కొడుకులకీ, ముగ్గురు కూతుళ్ళకీ జన్మనిచ్చేడు. ఉద్యోగ రీత్యా ఎక్కడెక్కడో కొండకోనల్లో పనిచేసిన రోజుల్లో కూడా పట్నంలో ఉన్న భార్యాపిల్లల్తో మంచి సంబంధాల్ని కలిగి ఉండేవాడు. తల్లి పెంపకంలోనే ఎక్కువ కాలం పెరిగినా, పిల్లలందరికీ తల్లీ, తండ్రీ అంటే అమితమైన గౌరవం, ప్రేమానూ-అంతులేని ఆదరణా అభిమానమూనూ, ముగ్గురు కొడుకులకీ, ముగ్గురు కూతుళ్ళకీ పెళ్ళిళ్ళు చేసేడు. అదృష్టవంతులకన్నీ కలిసొచ్చినట్టు-కోడళ్ళూ, అల్లుళ్ళూ కూడా కుటుంబంలో బాగా కలిసిపోయేరు. ఆఖరి కొడుకుకీ డిగ్రీ పెట్టుకుని స్వంత ఇంట్లో హాయిగా, ఆనందంగా ఉంటున్నారు వరదరాజులూ, యశోదాను

ఉద్యోగరీత్యా పై ఊళ్ళలో ఉంటున్న కొడకులూ, కూతుళ్ళూ అందరూ పండుగలకీ



పుట్టిన రోజులకనీ ఏదో ఒక వంకతో ఎప్పుడుపడితే అప్పుడు వస్తూనే ఉంటారు. వాళ్ళంతా ఎవరి ఊళ్ళలో వాళ్ళు ఉన్నా, వాళ్ళ మనవలు మాత్రం ఎప్పుడూ వరదరాజులు ఇంట్లోనే ఉంటారు. ఎప్పుడు శలవులు దొరుకుతాయా- ఎప్పుడెప్పుడు ఇంటికి వెళ్దామా అని చూస్తూ ఉంటారు. చిత్రమేమిటంటే వరదరాజులు కోడళ్ళూ, అల్లుళ్ళు కూడా అదే ఆత్రంతో ఉంటారు.

బాంధవ్యాలలోని మాధుర్యాన్ని వరదరాజులు కుటుంబ సభ్యులంతా బాగా రుచి చూసారు. అందుకేనేమో! ఆ ఇల్లు ఎప్పుడూ పెళ్ళివారిల్లు లాగా కళకళలాడుతూ ఉంటుంది.

మధ్యాహ్నం భోజనాల వేళ...

పిల్లలందరూ భోజనాలు చేసి బయట ఆడుకుంటున్నారు. వరదరాజులూ, కొడుకులూ, అల్లుళ్ళూ అందరూ కలిసి భోంచేస్తున్నారు. మామగారికి సాంబారు వడ్డిస్తూ ప్రస్తావన మొదలుపెట్టింది మహాలక్ష్మి.

''మా పిన్నికూతురు సరోజని మన శేఖరానికి ఇవ్వాలని ఉందన్నారు. మీ ఉద్దేశమేమిటి మామగారూ?'' అని అడిగింది.

''శేఖరానికి నచ్చితే, ఆ పిల్ల కూడా మీ అందరిలాగా మనలో కలిసిపోతుందని నీకు నమ్మకముంటే-నాకేమీ అభ్యంతరం లేదు. అలాగే చేసేద్దాం'' అన్నాడు వరదరాజులు.

''ఏమయ్యా శేఖరం? నీ ఉద్దేశమేమిటి?'' నవ్వుతూ అడిగింది మహాలక్ష్మి.

''మీ అందరి ఇష్టమే నా ఇష్టం వదినా! అందరికీ ఇష్టమైన సంబంధం చేసుకోవాలన్నదే నా ఉద్దేశం కూడానూ. ఇంకా నేనే ఈ టాపిక్ మాట్లాడుదామనుకున్నాను. ఇంతలో నువ్వే కదిపేవు'' ఇంకా ఏదో చెప్పబోయేడు శేఖరం.

మధ్యలోనే కల్పించుకుంటూ ''అయితే పెళ్ళికి మంచి తొందర మీదున్నావన్నమాట'' ఆటపట్టిస్తూ అంది భవాని.

''ఛ..ఛ..అదేం కాదు వదినా! మా కంపెనీ డైరెక్టరొకాయన వాళ్ళమ్మాయిని నాకిచ్చి పెళ్ళి చెయ్యాలనుందన్నారు. నాన్నగారితో మాట్లాడడానికి ఈరోజు సాయంత్రం మనింటికి వస్తానన్నారు. ఆ విషయమే చెప్దామనుకున్నాను'' అన్నాడు.

''ఓహో! అయితే అన్నయ్య లవ్‌లో పడ్డాడన్నమాట'' ఉడికిస్తూ అంది విజయ.

''ఏరా శేఖరం! అలాంటిదేమైనా ఉంటే చెప్పు. మేమేం అనుకోంలే'' నవ్వుతూ అన్నాడు నాగేశ్వరరావు.

''ఛ..ఛ..అలాంటిదేం లేదన్నయ్యా! మా ఎమ్‌డి గారు నా గురించి చాలా మంచిగా చెప్పేరుట. అందుకని ఆయన నన్ను అడిగేరు. నేను 'మా యింట్లో వాళ్ళిష్టం' అని చెప్పేను. ఈరోజైతే అందరూ ఉంటారని చెప్తే, ఇవ్వాళ సాయంత్రం వస్తానన్నారు'' అన్నాడు శేఖరం.

మంచి సంబంధం తన చెల్లెలికి కాకుండా పోతుందేమోనన్న అనుమానం కాస్త కష్టం కలిగించినా, ఆ ఇంటి పద్ధతి తెలిసినది కనుక మహాలక్ష్మి సర్దుకుంది. ''అయినా ఎవరికెవర్ని రాసి పెట్టేడో ఆ దేవుడు? ఏదైనా సరే- శేఖరానికి మంచి సంబంధమే రావాలి'' అనుకుంది.

భోజనాల తంతు పూర్తయింది.

★ ★ ★

''నమస్కారమండీ! నా పేరు రాధాకృష్ణ. మీ శేఖరం పనిచేస్తున్న కంపెనీలో నేనొక మేజర్ షేర్ హోల్డర్ని'' లోపలికొస్తూ అన్నాడు రాధాకృష్ణ.

''రండి! రండి! మీరొస్తారని మా అబ్బాయి ఉదయమే చెప్పేడు. కూర్చోండి'' అన్నాడు వరదరాజులు. కుటుంబ సభ్యుల పరిచయాలు అయ్యేక కాసేపు పిచ్చాపాటి మాట్లాడుకుని కాఫీ, ఫలహారాలు పూర్తి చేసేక అసలు విషయం మొదలుపెట్టేడు రాధాకృష్ణ.

''నాకొక్కర్తే కూతురండీ! పేరు రమాదేవి. నాకు ఈ కంపెనీలో వాటాయే కాకుండా చాలా వ్యాపారాలున్నాయి. మూడు తరాలదాకా కూర్చుని తిన్నా తరగని ఆస్తి ఉంది. ఎమ్.డి.గారు మీ అబ్బాయి గుణగణాల్ని గురించి బాగా చెప్పేరు. మా అమ్మాయి కూడా- ఆమధ్య ఆఫీసులో మీ శేఖరాన్ని చూసిందట. ఇష్టమేనంది. మీకు సమ్మతమైతే చెప్పండి. పెళ్ళి మీరెంత ఘనంగా చెయ్యమన్నా చేస్తాను. చెప్పండి. ఆకాశంలో చెయ్యమంటారా? విమానాలు బుక్ చేస్తాను. సముద్రం మీద చెయ్యమంటారా? షిప్‌లు బుక్ చేస్తాను. బట్టలు, నగలు, కట్నాలు, కానుకలు, లాంఛనాలు, విందులు, వినోదాలు..ఒకటేమిటి? అన్నీ మీరు కోరినట్టు, మీ ఇష్టప్రకారం జరిపిస్తాను. మీరెలాగ చెప్తే అలాగ చేస్తాను'' వినయంగానే చెప్పేడు రాధాకృష్ణ.

''చాలా సంతోషం. కానీ నేలవిడిచి సాము చెయ్యడం ఇష్టంలేని వాణ్ని. ఎవరికీ మాట రాకుండా పెళ్ళి చేస్తే అంతే చాలు'' నవ్వుతూ అన్నాడు వరదరాజులు.

''చెప్పేను కదా! మీరెలాగ చెప్తే అలాగేనని. అయితే నాదొక చిన్న విన్నపం'' సందేహిస్తూ అన్నాడు రాధాకృష్ణ.

''చెప్పండి... సంశయమెందుకు?'' అన్నాడు వరదరాజులు.

''పెళ్ళయిన తరువాత అబ్బాయి 'ఇల్లరికం' రావాలి. మరేం లేదు. మా అమ్మాయికి అమెరికాలో సెటిలవ్వాలని కోరిక. ఈ వ్యాపారాలేవో

కట్టమూరి రాంబాబు

అక్కడే చేసుకుందామని దాని ఉద్దేశ్యం'' అన్నాడు రాధాకృష్ణ.

పిడుగుపడ్డట్టు చూసాడు వరదరాజులు. రెండు నిమిషాలపాటు మాట్లాడలేకపోయాడు. ఆ తర్వాత తేరుకుని నెమ్మదిగా అన్నాడు. ''క్షమించండి రాధాకృష్ణగారూ! ఈ సంబంధం జరగదు.

## పరీక్షా సమయం

**జాతీయ అవార్డుతో అందరిదృష్టినీ ఆకర్షించిన 'షో' దర్శకుడు నీలకంఠ ఎంతో పకడ్బందీగా నిర్మిస్తున్న 'మిస్సమ్మ' గురించి ఇండస్ట్రీలో బాగా చర్చ జరుగుతోంది. 'ఒక్కడు', 'సింహాద్రి' సినిమాలతో అందర్నీ ఆకట్టుకున్న భూమిక ఈ చిత్రంలో ఒక హీరోయిన్ పాత్ర పోషిస్తోంది. ఇదిలా ఉంటే 'తేరే నామ్'తో సల్మాన్‌ఖాన్ సరసన కూడా నటించిన భూమిక తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. 'షో చిత్రం కంటే ఈ సినిమా చాలా సీరియస్ సబ్జెక్ట్. ఆ చిత్రానికి అవార్డు రావడం నాకెంతో ఉత్సాహాన్నిచ్చింది. మిస్సమ్మని దాని కన్నా విభిన్నంగా తీయడానికే నేను శ్రమపడుతున్నాను' అంటున్న నీలకంఠ సత్తా ఏమిటో సినిమా విడుదలయ్యాక గానీ తెలియదు.**

ఇల్లరికం పంపడానికి మేం ఎవ్వరం ఇష్టపడం?''

''దీంట్లో తప్పేముందండీ? మీకివ్వాల్సిన కట్నాలూ, కానుకలూ, లాంఛనాలూ అన్నీ ఇస్తానన్నాను కదా?'' అన్నాడు రాధాకృష్ణ.

''కట్నాలకీ, కానుకలకీ ఆశపడి నా పిల్లల్ని అమ్ముకోవడం నాకిష్టం లేదు. నా ముగ్గురు కొడుకులకీ, ముగ్గురు కూతుళ్ళకీ పెళ్ళిళ్ళు చేసేను. ఇప్పుడు నాకు ఎనిమిదిమంది కొడుకులూ, ఆరుగురు కూతుళ్ళూ ఉన్నారనుకుంటున్నాను. నా కోడళ్ళుకానీ, అల్లుళ్ళు కానీ ఏనాడూ పరాయి ఇంటి నుండి వచ్చిన వాళ్ళలా ప్రవర్తించలేదు. వాళ్ళే కాదు. మా వియ్యాలవారు కూడా మా కుటుంబ సభ్యుల్లా కలిసిపోతారు. నా పిల్లలు కూడా వాళ్ళ అత్తవారింట్లో అలాగే కలిసిపోతారు. పెళ్ళి జరగడం వలన బంధుత్వాలూ, బాంధవ్యాలూ పెరగాలిగానీ తరిగిపోకూడదు. నాక్కావలసింది వాళ్ళలాగా కలిసిపోయే కుటుంబం కానీ, డబ్బూ బంగారమూ ఇచ్చి మనుషుల్ని వేరు చేసే సంబంధం కాదు'' కాస్త ఆవేశంగా అన్నాడు వరదరాజులు.

''మీది మరీ చాదస్తమండీ! ఈ రోజుల్లో కూడా ఇంకా సమిష్టి కుటుంబాలెక్కడ ఉన్నాయి చెప్పండి? ఎవరి తోవ వాళ్ళు చూసుకోవాలి గానీ?'' అన్నాడు రాధాకృష్ణ.

''అదే పొరపాటు రాధాకృష్ణగారూ! ఒకప్పుడు మనుష్యులిలా ఆలోచించబట్టే ఈరోజు సమిష్టి కుటుంబాలు కరువయ్యేయి. ప్రతి ఒక్కరూ 'భార్యా, భర్తా, పిల్లలూ మాత్రమే' కుటుంబం అన్న ధోరణికి వచ్చేరు. ఈరోజున ప్రతి ఒక్కరికీ తమ పిల్లలు సైతం తమని చూస్తారో? చూడరో? అన్న భయం పట్టుకుంది. ఈ స్వార్థపు ఆలోచనలు ఇలాగే పెరిగితే, కొన్నాళ్ళకి కుటుంబమంటే భార్యాభర్తలు మాత్రమేననీ, ఆ తరువాత కుటుంబమంటే 'తను' మాత్రమేననే వికృతపు ఆలోచనలు పుట్టినా మనం ఆశ్చర్యపోనక్కరలేదు.


సమిష్టి కుటుంబమంటే అందరూ ఒకే చూరు క్రింద ఉంటూ, ఒకే వంట తింటూ ఉండాలని నేననడం లేదు. అలాగే ఉండ గలిగితే మంచిదే. కానీ ఉద్యోగాలూ, వ్యాపారాలూ చేస్తూ వేర్వేరు ఊళ్ళల్లో ఉన్నప్పుడు అది సాధ్యపడక పోవచ్చును. కానీ 'ఒకరి కోసం ఒకరు' అన్న భావనని మాత్రం మనం చచ్చిపోనివ్వకూడదు. భావనే పోయిన రోజున మన సమాజమే దాని ఔన్నత్యాన్నీ, అస్థిత్వాన్నీ కూడా కోల్పోతుంది'' కటువుగా చెప్పేడు వరదరాజులు.

''సరే! మీరన్నట్టుగానే అనుకుందాం. మీకు అయిదుగురు కొడుకులున్నారు కదా! ఒక్క కొడుకుని ఇల్లరికం పంపినంత మాత్రాన మీకొచ్చే కష్టం, నష్టం ఏమీ ఉండదు గదా!'' అన్నాడు రాధాకృష్ణ.

''చెట్టు తనకి పూసిన పువ్వులన్నీ తనతోనే ఉండాలనుకుంటుంది. అలా ఉన్నప్పుడే ఆ పూలకీ, ఆ చెట్టుకీ కూడా అందమూ, ఆనందమూనూ. అందులో ఒక్క పువ్వు వేరైనా ఆ చెట్టుకి మిగిలేది బాధే.. తీరని వ్యధే'' అన్నాడు వరదరాజులు.

కారెక్కబోతున్న రాధాకృష్ణ ఒక్క క్షణం ఆగి-

''మరొక్కసారి ఆలోచించండి. మీరన్నట్టుగానే చూసినా, నాకున్న ఒక్క కూతుర్నీ పంపించడం నాకూ కష్టంగానే ఉంటుంది కదా!'' అన్నాడు.



''మీ బాధ నేనర్థం చేసుకోగల్ను. మీరలా ఆశపడటం మీవరకు సమంజసమే కావచ్చును. కాకుంటే అది మా వలన మాత్రం తీరదని చెప్పగలను. మీ అభిరుచులకు తగిన సంబంధం మరొకటి దొరకవచ్చు. ప్రయత్నించండి'' అన్నాడు వరదరాజులు.

దుమ్ము రేపుకుంటూ బయల్దేరిన కారు, ఆ కుటుంబ సభ్యులకు క్రమేపీ దూరమై కనుమరుగయింది.

''ఏరా శేఖరం? నీకేమైనా కష్టం కలిగించేనా?'' ఇంట్లోకొస్తూ అడిగేడు వరదరాజులు.

''నాన్నగారూ! ఉదయం అనుకున్న లడ్డూల పోటీ ఇప్పుడు పెట్టుకుందామా? డబ్బులు కావాలంటే చెప్పండి.. అప్పిస్తాను'' నవ్వుతూ అన్నాడు శేఖరం.

''ఇంకా చూస్తావేం? ఆ లడ్డూల డబ్బా ఇలా పట్రావే!'' అంటూ అర్థ రేసాడు నాగేశ్వరరావు-మహాలక్ష్మినుద్దేశించి.

గుండెలో పొంగిన సంతోషం సన్నటి నీటి పొరగా కళ్ళలో కదులుతుండగా డబ్బా మూత తీసేడు వరదరాజులు.